627) పాడి

ప॥ ఇందులోన నే నెవ్వరితో బోలుదు । అంది నీవాడ నేనను కొంటిజుమ్మీ ॥

చ॥ అంబుజనాథ నీశరణనువారలు । అల నారదసనకాదులు ।
కెలన మరియు నీ కింకరవర్తులు । తెలిసినబ్రహ్మాదిదేవతలు ॥

చ॥ నోరార హరి నిను నుతించువారలు । చేరువనుండేటి శేషాదులు ।
ధారుణిలో నీదాసానుదాసులు । మారుతిముఖ్యులు మహామహులు ॥

చ॥ బడి నీచే ముక్తివడసినవారలు । సుడిగొనుమునిజనశుకాదులు ।
కడగిన శ్రీవేంకటపతి నీవే । తడవి నన్ను దయదలచుమీ ॥